17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 05 జూన్ 2024 | పేజీలు 8

# దటీజ్ దగ్గుపాటి

తొలిసారి పోటీ చేసి తిరుగులేని విజయాన్ని అందుకున్న వెంకటేశ్వర ప్రసాద్..

అనంత అర్బన్‌లో రికార్డ్ స్థాయి మెజార్టీతో దగ్గుపాటి విజయం



ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ముందుకు కదిలిన నాయకుడు దగ్గుపాటి..

భారీ విజయంతో అర్బన్ లో అంబరాన్ని అంటిన సంబరాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్

కొత్తగా అసెంబ్లీ స్థానానికి పోటీ చేశాడు.. ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి..

మిగతా 2లో

## అనంత జిల్లా టిడిపి ఖిల్లా...

- రెండు లోక్ సభ స్థానాల్లోనూ ఘన విజయం...
- హ్యాట్రిక్ సాధించిన నందమూరి బాలకృష్ణ...
- 41,659 ఓట్ల మెగా మెజార్టీ సాధించిన కాలవ శ్రీనివాసులు
- జెసి కుటుంబానికే పట్టం కట్టిన తాడిపత్రి ప్రజలు...
- రెండు రిజర్వేషన్ నియోజకవర్గాల్లోనూ దూసుకెళ్లిన సైకిల్..
- మిన్నంటిన టిడిపి జనసేన బిజెపి విజయోత్సవాలు...
- ఊహించని ఫలితాలతో డీలాపడ్డ వైసిపి శ్రేణులు...



# సూపర్ సిక్స్ @ క్లీన్ స్వీప్

14 అసెంబ్లీ స్థానాలలో జెండా పాతిన తెదేపా కూటమి...

మిగతా 03

2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కనీవిని ఎరుగని విజయాన్ని సాధించింది. ఒకప్పటి కంచుకోట అయిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో తన పూర్వ పట్టును సాధించి 'అనంత జిల్లా టిడిపి ఖిల్లా' అని నిరూపించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలను క్లీన్ స్వీప్ చేయగా రెండు లోక్ సభ స్థానాల్లో ఘనవిజయం సాధించింది. రెండు రిజర్వేషన్ నియోజకవర్గాల్లోనూ సైకిల్ పార్టీ దూసుకెళ్లింది. n అనంతపురం విద్య మేజర్ న్యూస్ -

ఉరవకొండ నియోజకవర్గం లో టిడిపి అభ్యర్థి కేశవ్ భారీ విజయం...




# సెంటిమెంట్ బ్రేక్...

రాష్ట్రంలోనే ఉరవకొండ నియోజకవర్గానికి ఓ సెంటిమెంట్ ఉంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ నియోజకవర్గ గెలుపోటములు రాష్ట్రాన్ని పరిపాలించే పార్టీని నిర్దేశిస్తాయని అంటారు. అందుకు అనుగుణంగానే ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి ఓడితే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది.

కూడేరు మేజర్ న్యూస్

టిడిపి నేతల సంబరాలు.. పయ్యావుల కేశవ్ మంత్రి పదవిపై చిగురిస్తున్న ఆశలు

సమర్థతకు పట్టం కడితే.. మంత్రి పదవికి కేశవ్ అత్యంత అర్హులు..

అధినేత మనసులో ఏముందో..?



03 పేజీలో



నాల్గవ సారి జయకేతనం ఎగురవేసిన ధీర వనిత..



# ఓటమి ఎరుగని పరిటాల సునీత...

రాప్తాడులో రికార్డ్ స్థాయిలో మెజార్టీతో విక్టరీ..

ప్రకాష్ రెడ్డి సోదరులపై స్పష్టంగా కనిపించిన వ్యతిరేకత...

అన్ని మండలాల్లోనూ సునీత ఆధిక్యం...

అంబరాన్నంటిన సంబరాలు.. జనసంద్రంగా మారిన పరిటాల నివాసం...

రామగిరి మేజర్ న్యూస్:

తనకు ఓటమి అంటే ఏంటో తెలియదని.. మాజీ మంత్రి పరిటాల సునీత మరోసారి నిరూపించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయంతో తనకు సాటే లేదని చాటారు. రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయి మెజార్టీ (23,500)తో గెలుపొంది తెలుగుదేశం పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. తన కుమారులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ తో కలసి కౌంటింగ్ కేంద్రానికి వెళ్లి ఆమె డిక్లరేషన్ ఫామ్ అందుకున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఐదేళ్ల అరాచక పాలనకు.. సుపరిపాలన అందిస్తామన్న టీడీపీకి మధ్య జరిగిన పోరులో పరిటాల సునీత భారీ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డి సోదరులపై వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో వారు సాగించిన దమనకాండకు ఈ విజయంతో సునీత ముగింపు పలికారు. గత ఐదారు నెలలుగా

మిగతా 04

జిల్లాలో ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా ముగిసిన సాధారణ ఎన్నికలు

మిగతా 03

# 75 వీరాపురంలో టిడిపి కార్యకర్తల సంబరాలు



**గుమ్మగట్ట మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, తెదేపా అనంత పార్లమెంటు అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణలు ఆదిత్యం కొనసాగింపుతో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం అనంతపురం జేఎన్టీయూలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం సంబంధించి 11వ రౌండ్ పూర్తి కాగానే కాలవక 14725 ఆదిత్యంలో కొనసాగు తూ ఉండడంతో రాయదుర్గం నియోజ కవర్గం గుమ్మగట్ట మండలం టీడీపీ నాయకులు 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు ఆదేశాల మేరకు టీడీపీ యువ సైన్యంలోని పలువురు కలిసి కాలవ, అంబిక కు మద్దతుగా సంబరాలు జరుపుకున్నారు. కాలవ మొదటి రౌండ్ నుంచే వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పై ఆదిక్యం కనపరుస్తున్నారని, సంబరాల్లో బోండా తిప్పే రుద్ర, కుంబైయా గారి తిప్పేస్వామి, పూజారి తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దటీజ్ దగ్గుపాటి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇబ్బంది పెట్టే వారు చుట్టూ చేరారు.. కష్టాలు పలుకరించాయి.. బెదిరింపులు వచ్చాయి.. అయినా ఎక్కడా వెనక్కు తగ్గలేదు.. ఆయన ధైర్యం ముందు విజయం తలవంచింది. దటీజ్ దగ్గుపాటి. ఇదీ అనంతపురం అర్బన్ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రయాణం చేసిన తీరు. సరిగ్గా 45రోజుల ముందు నియోజకవర్గంలో అడుగు పెట్టాడు... ఎన్నో వ్యతిరేకతలు చూశాడు..



అయినా వెనకడుగు వేయకుండా పార్టీని మొత్తం తన చేతుల్లోకి తీసుకుని జిల్లా కేంద్రంలో పసుపు జెండా రెపరెపలాడించాడు. గత రెండు దశాబ్దాల్లో ఎప్పుడూ చూడని స్థాయిలో మెజార్టీ సాధించి... రికార్డులు బద్దలు కొట్టాడు. సార్వత్రిక ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పై భారీ మెజార్టీ సాధించి.. తానేంటో నిరూపించుకున్నారు. అనంతపురం అర్బన్ టికెట్ కోసం ఎంతో మంది పోటీ పడినా.. ఎవరూ ఊహించని విధంగా దగ్గుపాటి ప్రసాద్ టికెట్ సాధించారు. అప్పుడే ఆయన సగం విజయం సాధించినట్లైంది. ఇక పార్టీలో చాలా మంది నుంచి వ్యతిరేత ఎదురైనా అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొన్నారు. వారం రోజుల్లోపు పార్టీని తన గ్రిప్ లోకి తీసుకున్నారు. కొంత మంది నేతలు మేము సహకరించమని బెదిరించినా.. పరోక్షంగా దెబ్బ తీయాలని చూసినా దగ్గుపాటి ఎక్కడా వెనక్కు తగ్గలేదు. అన్నింటినీ భరిస్తూ ప్రజా క్షేత్రంలో వెళ్లారు. ఓవైపు తనతో పాటు టీడీపీ శ్రేణులంతా పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యంగా దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి, జనసేన, బీజేపీ నాయకులు క్షేత్ర స్థాయిలో దగ్గుపాటి అనే పేరును వినిపించేలా చేశారు. టీడీపీ ఇచ్చిన హామీలతో పాటు నగరానికి ఇచ్చిన హామీలు జనంలో పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేలా చేశాయి. మొత్తం సమష్టి కృషితో ఎన్నికల కోసం బలంగా పని చేశారు. కొందరు సహకరించకపోయినా ప్రజలు మాత్రం దగ్గుపాటి వైపు నిలిచారు. కౌంటింగ్ ని పరిశీలిస్తే.. ప్రతి రౌండ్ లో కూడా దగ్గుపాటికి మంచి మెజార్టీ కనిపించింది. పోస్టల్ బ్యాలెట్ లో కూడా రికార్డ్ స్థాయిలో మెజార్టీ వచ్చింది. ఇటీవల కాలంలో ఎవరికీ ఇవ్వని మెజార్టీని ప్రజలు దగ్గుపాటి ప్రసాద్ కు ఇచ్చారు. గెలుపు తర్వాత అనంతపురం అర్బన్ తో పాటు అన్ని డివిజన్లు, పంచాయతీల్లో సంబరాలు మిన్నంటాయి. బాణా సంచా కాలుస్తూ పసుపు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. తన విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ దగ్గుపాటి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మరోవైపు నగరానికి ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

# భాను కోటలో ఉద్రిక్తత

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని కనగానపల్లి మండలం భానుకోట గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. గ్రామానికి చెందిన రాజకుమార్, రామకృష్ణ, రామాంజి, కుల్లాయప్ప, గోపాల్, సర్దానప్ప లపై అదే గ్రామానికి చెందిన మాధవరాజు బాలరాజు లక్ష్మీనారాయణ అంజి రాజశేఖర్ అమర్ అనే వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. దీంతో తీవ్ర గాయాల పాలైన వారిని అనంతపురం ప్రభుత్వా సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భారీగా కర్నాటక మద్యం పట్టివేత

**ఒకరి అరెస్టు... 45 బాక్సుల**

**కర్నాటక మద్యం, తుఫాన్ వాహనం స్వాధీనం**

**రాయదుర్గం సెబ్ సి.ఐతో కలిసి వివరాలు వెల్లడించిన సెబ్ అదనపు ఎస్పీ జి.రామకష్ణ**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఐపిఎస్ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో రాయదుర్గం సెబ్ సి.ఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో సెబ్ పోలీసులు భారీగా కర్నాటక మద్యం పట్టుకున్నారు. కనేకల్లు మండల కేంద్రానికి చెందిన వెంకట నారాయణరెడ్డిను పక్కా రాబడిన సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో సి.ఐ బృందం గుమ్మగట్ట మండలం గొల్లపల్లి శివార్లలో అరెస్టు చేశారు. ఓనర్ కమ్ డ్రైవర్ అయిన ఇతను తుఫాన్ వాహనంలో కర్నాటకలో రాంపుర నుండీ అక్రమంగా అనంతపురంనకు తరలిస్తున్న 45 బాక్సుల కర్నాటక మద్యంను వాహనం సహా సీజ్ చేశారు. ఈ 45 బాక్సుల్లో 4,320 కర్నాటక టెట్రా పాకెట్లు ఉన్నాయి. కర్నాటకలో తక్కువ ధరలకు కొనుగోలు చేసి అనంతపురంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇతనిపై ఇదివరకే కనేకల్లు, కళ్యాణదుర్గంలలో కేసులు ఉన్నాయి. మంగళవారం జరిగిన రైడ్ లో సిఐతో పాటు పాల్గొన్న ఏఎస్సై షఫీ, కానిస్టేబుళ్లు ఇమ్రాన్ బాషా, శివయ్యలను సెబ్ అదనపు ఎస్పీ అభినందించారు.





# అప్పగించిన విధులు చిత్తశుద్ధితో సక్రమంగా నిర్వర్తించండి

**జిల్లా ఎస్పీ గౌతమిశాలి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

కౌంటింగు కేంద్రమైన జెఎన్టీయు, పరిసరాలలో బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది ప్రతీ ఒక్కరిని జిల్లా ఎస్పీ గౌతమిసాలి అప్రమత్తం చేశారు. విధుల పాయింట్లలో ఉన్న పోలీసుల వద్దకు వెళ్లి చెక్ చేసి ఈరోజు వారికి అప్పగించిన విధులను మళ్లీ గుర్తు చేశారు. ఎంట్రీ పాయింట్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. రిటర్నింగు అధికారి జారీ చేసిన అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి కౌటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. వారి వెంట బాల్ పెన్, ప్లెయిన్ పేపర్ మాత్రమే ఉండాలి. సెల్ ఫోన్లను కూడా మొబైల్ డిపాజిట్ కేంద్రంలో చేయించాలన్నారు. ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ... కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా పూర్తి చేసేందుకు కౌంటింగ్ బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.





# లారీ అదుపు తప్పి బోల్తా.. డ్రైవర్ కు గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని తాడిపత్రి నియోజ కవర్గం పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట వద్ద లారీ అదుపుతప్పి బోల్తా పడి యాడికి మండల కేంద్రానికి చెందిన భరత్ అనే లారీ డ్రైవర్ తో పాటు అతని కుమారులు భాను ప్రకాష్ విష్ణువర్ధన్ లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేరళ నుంచి కొలిమిగుండ్లకు వస్తున్న లారీ ముచ్చుకోట అటవీ ప్రాంతం వద్ద అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారు చెప్పిందే నిజమైంది

**- మూడు నెలల కిందటే సైకిల్‌దే విజయమన్నారు**





**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణ పరిధిలోని జి కొట్టాల గ్రామంలోని ముత్యా లమ్మ పేటలో వెలసిన ముత్యాలమ్మవారు 2019 ఎన్నికలలో రెండు నెలల ముందుగానే అధికారంలోకి వచ్చేది ఫ్యాన్నేని అమ్మవారి చెప్పిన ఆ వాక్కు నూటికి ముమ్మాటికి నిజమైంది. అలాగే ఈ 2024 ఎన్నికలు సమీపిస్తున్న రెండు నెలలు ముందుగానే ఈసారి సైకిల్ దే అధికారమని ఆలయ ప్రధాన పూజారి గంగారాజు స్వామి వాక్కు నిజమైంది.



## పామిడిలో టీడీపీ నాయకుల సంబరాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : పామిడి, సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంపై తెలుగు తమ్ముళ్లు సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని ఎద్దులపల్లి సర్కి ల్లో లో టీడీపీ విజయోత్సవ సంబరాలను సీఐ రాజశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో అడ్డుకున్నారు. దీంతో తెలుగు తమ్ముళ్లు తిరగబడ్డారు. ఆ వాగ్వివాదంలోనే బాణా సంచా పేల్చి తమ ఆనందంను వ్యక్తంచేశారు. దీంతో పోలీసులు చేసేదేమీ లేక మిన్న కుండిపోయారు. ఎద్దులపల్లి సర్కిల్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకూ ర్యాలీ చేపట్టారు. సైకిల్ను పైకి ఎత్తి తమ అభిమానంను చాటుకున్నారు. ఈ ర్యాలీలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పట్ట ణంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో టీడీపీ నాయకులు ప్రత్యేక విందులు ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో పెట్టెల్లను కొట్టి నాయకులు విందు ఆరగించడం విశేషం.



## జిల్లాలో ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా ముగిసిన సాధారణ ఎన్నికలు

### ఎన్నికల ప్రక్రియకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

### జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మేజర్ న్యూస్:

విజయవంతంగా కౌంటింగ్ నిర్వహణకు సహకరించిన జిల్లా ప్రజలకు, ఓటర్లకు, జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు, జిల్లా స్థాయి నుంచి గ్రామ వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడీఓలు, సిబ్బందికి, ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లకు, జిల్లా ఎస్పీకి, ధన్యవాదాలు.. అనంతపురం నగరంలో ఉన్న జేఎన్టీయూలోని కౌంటింగ్ కేంద్రాల్లో మంగళవారం ఉదయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడం జరిగింది : జిల్లా కలెక్టర్. ఎప్పటికప్పుడు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ రిటర్నింగ్ అధికారులకు సూచనలు, పలు ఆదేశాలు ఇస్తూ ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు కౌంటింగ్ వేగంగా జరిగేలా, ఫలితాలను సకాలంలో వెల్లడించేలా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు మనీష్ సింగ్, ఉరవకొండ, కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు సి.అజయ్ నాథ్ ఝ , రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు అజయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్ కుమార్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, శిరీష, కరుణకుమారి, పార్లమెంటరీ నియోజక వర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండారు శ్రావణి శ్రీ ఘనవిజయం

### -మరోసారి నిజమైన శింగనమల సెంటిమెంట్..

### - అధికారంలోకి వచ్చిన టిడిపి..



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యేగా బండారు శ్రావణి శ్రీ వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు పై దాదాపు 8159 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.దీంతో బండారు శ్రావణి శ్రీని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కట్టప్ప గారి రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని భవిష్యత్తు తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమికి ఓటు వేశారని అందులో భాగంగా శింగనమల నియోజకవర్గం నుండి బండారు శ్రావణిని కూడా గెలిపించిన శింగనమల నియోజకవర్గ ఓటర్లైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి అభ్యర్థి పై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ఓటర్ల నమ్మకాన్ని వమ్ము కానీ కుండా, నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అదేవిధంగా టీడీపీ విజయానికి కృషి చేసిన టిడిపి నాయకులకు టిడిపి కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సెంటిమెంట్ గా మారిన శింగనమల నియోజకవర్గ సెంటిమెంట్ మరోసారి రుజువు అయింది.

నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా బండారు శ్రావణి శ్రీ విజయం సాధించడం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో శింగనమల నియోజకవర్గం సెంటిమెంట్ మరోసారి నిజమైంది విజయం సాధించింది. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు పర్వాతనేని శ్రీధర్ బాబు, మండల కన్వీనర్ అశోక్ కుమార్, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, కేశన్న, ఎంపీ మాజీ ఎంపిటిసి నారాయణస్వామి, నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ @ క్లీన్ స్వీప్..

›› మొదటి పేజీ తరువాయి

### సూపర్ సిక్స్ @ క్లీన్ స్వీప్..

తెదెపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థుల విజయానికి బాటలు వేసింది. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ పథకాలు పోలింగ్ బూత్ లలో ఓట్ల వర్షాన్ని కురిపించాయి. కూటమి అభ్యర్థులు ఈ పథకాల లబ్ధిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడంతో టిడిపి అఖండ విజయం ఆవిష్కృతమైంది.

### భారీ మెజార్టీతో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు..

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. నందమూరి పురముగా పిల్చుకొనే హిందూపురం నియోజకవర్గంలో నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు. రాష్ట్రంలో అందరి చూపును తన వైపు తిప్పుకున్న తాడిపత్రి నియోజకవర్గం ప్రజలు జేసీ కుటుంబానికి పటం కట్టారు. జిల్లాలోనే రాయదుర్గం నియోజకవర్గం కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు 41,659 ఓట్ల భారీ మెజార్టీ సాధించారు. సెంటిమెంట్ నియోజకవర్గం సింగనమల లో బండారు శ్రావణి శ్రీ 6826 మెజార్టీ సాధించారు. కదిరి నియోజకవర్గంలో కందికుంట వెంకటప్రసాద్ 6266, మడకశిరలో 25 ఓట్లతో ఎమ్మెస్ రాజు విజయం సాధించారు. అనంతపురంలో దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ 23023, కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబు 37795 ఓట్లతో విజయం సాధించారు. ధర్మవరంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్ 7912 విజయం సాధించారు. తాడిపత్రిలో జెసి అస్మిత్ రెడ్డి 29068, రాప్తాడు లో పరిటాల సునీత 23329 భారీ మెజారిటీతో విజయం సాధించారు. పుట్టపర్తి లో పల్లె సింధూర రెడ్డి 9870 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కదిరిలో కందికుంట వెంకటప్రసాద్ 6266 ఓట్లతో మెజారిటీ సాధించారు. పెనుగొండలో అఖండ విజయంతో సవితమ్మ 33629 ఓట్లతో విజయం సాధించింది. ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 102046 ఓట్లను పయ్యావుల కేశవ్ దక్కించుకొని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి పై 21, 704 ఓట్ల మెజారిటీని సాధించారు. గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం 101700 ఓట్లను సాధించి సమీప ప్రత్యర్థి వై వెంకట్రామిరెడ్డి పై 6826 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో బాలకృష్ణ 105778 ఓట్లను సాధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దీపికపై 31602 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

### మిన్నంటిన టిడిపి జనసేన బిజెపి విజయోత్సవాలు..

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి అభ్యర్థులు రెండు లోక్ సభ 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అఖండ విజయం సాధించడంతో ఆయా పార్టీల శ్రేణుల విజయోత్సవాలు మిన్నంటాయి. బాణా సంచ పేల్చుతూ.. కేక్ లు కట్ చేస్తూ.. మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

### ఊహించని ఫలితాలతో డీలాపడ్డ వైసిపి శ్రేణులు..

మంగళవారం విడుదలైన ఫలితాలు వైసిపి అభ్యర్థులు శ్రేణులకు ఏమాత్రం మింగుడు పడడం లేదు. కౌంటింగ్ ప్రారంభమైన తొలి గంట నుంచే టిడిపి ఆధిక్యం కొనసాగుతూ వచ్చింది. ఓటమి అంచులకు చేరుకుంటుండగానే వైసిపి అభ్యర్థులు ఇంటి బాట పట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఓటమి పాలు కావడం ఆ పార్టీ శ్రేణులనే కాదు రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయానికి గురి చేసింది. 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం నాలుగు నియోజకవర్గాల్లో వైసిపి పాగా వేస్తుందని భారీ స్థాయిలో చర్చ జరిగింది. వైసిపి గెలుస్తాదనుకున్న నియోజకవర్గాల్లో టిడిపి మెజార్టీ సాధించడం ప్రజా తీర్పును ప్రస్ఫుటం చేసింది. ఏదేమైనా 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వైసిపి శ్రేణులను పూర్తిస్థాయిలో డీలపడేలా చేశాయి.

## సెంటిమెంట్ బ్రేక్...

›› మొదటి పేజీ తరువాయి

గెలిచిన అభ్యర్థి పార్టీ ప్రతిపక్షంలో నిలుస్తూ వచ్చింది. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు సెంటిమెంట్ ని బ్రేక్ చేశాయి. ఉరవకొండ నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 1,02,046 ఓట్లను సాధించి తన సమీప ప్రత్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి పై 21,704 ఓట్ల భారీ మెజార్టీతో విజయాన్ని సాధించారు. దీంతో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకుంటుంటాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వేడుకలు మిన్నంటాయి.

### పయ్యావుల కేశవ్ మంత్రి పదవిపై చిగురిస్తున్న ఆశలు..

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ వస్తున్న పయ్యావుల కేశవ్ ఎప్పుడు గెలిచినా ఆ పార్టీ ప్రతిపక్షంలో ఉంటూ వచ్చింది. అధికారంలోకి వచ్చిన సందర్భంలో కేశవ్ ఓటమిపాలు కావడం ఆయనకు మంత్రి పదవి వచ్చేందుకు అవకాశాలను సన్నగిల్లేల చేశాయి. తాజాగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో కేశవ్ విజయం సాధించడంతో ఉరవకొండ టిడిపి శ్రేణులు, అక్కడి ప్రజలు, కేశవ్ అభిమానుల్లో



మంత్రి పదవి పై ఆశలు చిగురిస్తున్నాయి.

సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు... పలు శాఖలపై అవగాహన, పట్టు.. అసెంబ్లీలో ఎప్పుడు గ్రంధాలయాల్లోనే ఎక్కువగా సమయం గడిపే నిత్య విద్యార్థి అయిన కేశవ్ క్రియాశీలకమైన శాఖ మంత్రి పదవి ని అధిష్టించేందుకు అత్యంత అర్హులని చెబుతున్నారు. అనుభవం.. అవగాహన.. ప్రత్యర్థుల ప్రశ్నలకు తన వాక్చాతుర్యంతో దీటైన సమాధానాలు ఇచ్చే కేశవ్ కు ఈసారి మంత్రి పదవి తథ్యం అన్న ఆశలు ఉరవకొండ నియోజకవర్గం శ్రేణుల్లో చిగురిస్తున్నాయి. మరి అధినేత.. ముఖ్యమంత్రి చంద్రబాబు మనసులో ఏముందో..?

# శ్రావణికి పట్టం కట్టిన సింగనమల నియోజకవర్గ ప్రజలు

### విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



గార్లదిన్నె మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యేగా బండారు శ్రావణి శ్రీ వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు పై దాదాపు 8788 ఓట్ల మెజారిటీతో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యేగా బండారు శ్రావణి శ్రీ ఘనవిజయం సాధించింది. సింగనమల నియోజకవర్గ ప్రజలు తమ ఇంటి అడుపడుచు గా బండారు శ్రావణ శ్రీ ని జై కొడుతూ అండగా నిలిచారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ..గెలుపు కోసం కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతానని పేర్కొన్నారు. బలం, బలగం సింగనమల నియోజకవర్గ ప్రజలే అని, వారి ఆశీర్వాదాలు ఎప్పటికి తనతోనే ఉంటాయన్నారు.



# తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు

రాయదుర్గం, మేజర్ న్యూస్ : మంగళవారం జరిగిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో భాగంగా రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు 41370ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా జై కాలవ శ్రీనివాసులు, జై తెలుగుదేశం అంటూ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని పలుచోట్ల కేక్ కటింగ్ లు ఎమ్మెల్యే తాలుకంటూ రాయించి ద్వారక ఏజెన్సీ పశుపతి నాయుడు కేక్ కట్ చేశారు. మరి కొంతమంది పట్టణంలో రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలువ శ్రీనివాసులు అఖండ మెజార్టీతో గెలుపొందడంతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టి తొగట వీర క్షత్రియ సంఘం నాయకులు మరియు కులస్తులు సంబరాలు చేసుకున్నారు.

# ప్రజాతీర్పును శిరసా వహిస్తాం

### వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వరరెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజాతీర్పును శిరసావహిస్తానని వైస్సార్సీపీ ఉరవకొండ అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో తనకు ఓట్లేసిన ఓటర్లందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఏది ఏమైనా ప్రజల పక్షాన ఉండి నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. వైస్సార్సీపీ శ్రేణులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎవరు అధైర్య పడవద్దని విశ్వేశ్వరరెడ్డి సూచించారు.

### ఉరవకొండలో తెదేపా

# గెలుపు సునామీ...

## 21,704 ఓట్ల మెజారిటీతో

### పయ్యావుల కేశవ్ గెలుపు

### రెండు దశాబ్దాల సెంటిమెంట్‌కు తెర





ఉరవకొండ, మేజర్ న్యూస్ : గత రెండు దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఉరవకొండ ఎన్నికల సెంటిమెంటుకు ఈ దపా ఫలితాలతో తెరపడింది. ఉరవకొండ నియోజకవర్గంలో తెదేపా గెలుపు సునామి సృష్టించింది. 21,704భారీ మెజార్టీ పయ్యావుల కేశవ్‌ను వరించింది. నియోజకవర్గం నుంచి విజయం సాధించి 1994 నాటి గత గెలుపు చరిత్రను తిరిగి పునరావృతం చేస్తానన్న తన ఆకాంక్షను పయ్యావుల కేశవ్ సాకారం చేసుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ లో 15రోడ్లకు తెదేపా అభ్యర్థి పయ్యావుల కేశవ్ కు 1,00,550 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి కి 79,746 ఓట్లు దక్కాయి.2184 పోస్టల్ బ్యాలెట్లు పోలయ్యాయి. దీంట్లో పయ్యావుల కేశవ్ కు 1496 ఓట్లు లభించగా, వై విశ్వేశ్వర్ రెడ్డి కి 596 ఓట్లు మాత్రమే వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులోనూ కేశవ్ కు 900 భారీ ఊరట లభించింది. మొత్తంగా తెదేపా అభ్యర్థి పయ్యావుల కేశవ్ కు 21,704 భారీ మెజార్టీ లభించింది.తెదేపా అభ్యర్థి సోదరులు పయ్యావుల శ్రీనివాసులు, ఎమ్మెల్యే కేశవ్ తనయులు పయ్యావుల విక్రమసింహ,పయ్యావుల విజయసింహ తమదైన వ్యూహంతో ప్రచార సరళని కొనసాగించారు. పార్టీలోని తమ బలమైన క్యాడర్ ను ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్లి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న తీవ్రమైన వ్యతిరేకతతో వైకాపా ఎన్నికల ఫలితాల్లో ఊహించని విధంగా చతికిల పడింది. ఉరవకొండ నియోజకవర్గ ఎన్నికల ఫలితాలను 15రౌండ్లలో లెక్కించగా ఏకంగా 14 రౌండ్లలో తన ఆధిక్యతను కనబరిచిన తెదేపా తన సత్తా చాటింది. కేవలం 5వ రౌండ్లో మాత్రమే వైకాపా అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి కి 147 మెజార్టీ దక్కినట్లు సమాచారం. ఇది ప్రజా విజయమని, నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అధికార వైకాపాపై ఉన్న వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ, కసితో, ఎంతో బాధ్యత వహించి అధికార మార్పిడి కోరి తెదేపా, భాజపా, జనసేన కూటమికి పట్టం కట్టినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ శ్రేణులు విజయోత్సవాల్లో మునిగిపోయారు.






# ఓటమి ఎరుగని పరిటాల సునీత...

▸▸ మొదటి పేజీ తరువాయి

పార్టీ శ్రేణులు అలుపెరగకుండా పని చేసి..బాబు సూపర్ సిక్స్ ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా వైసీపీ వైఫల్యాలను దుర్మార్గాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. గ్రామ గ్రామాన, వీధి వీధి తిరుగుతూ టీడీపీ కోసం పని చేశారు. పరిటాల కుటుంబంలో పరిటాల శ్రీరామ్ ఆయన సతీమణి జ్ఞాన, సిద్ధార్థ ఆయన సతీమణి తేజశ్వి, వారి కుటుంబసభ్యులంతా అలుపెరగకుండా పని చేశారు. ఫలితంగా మంగళవారం నాటి ఫలితాల్లోవారి శ్రమ కనిపించింది. పరిటాల సునీత గెలుపు తర్వాత అనంతపురంలోని ఆమె నివాసం వద్దకు వేలాదిగా పార్టీ శ్రేణులు, నాయకులు తరలివచ్చారు. బాణాసంచా కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ, మిఠాయిలు పంచుకుంటూ, డప్పులు వాయిస్తూ ఇలా సంబరాలు మిన్నంటాయి. పరిటాల సునీత మళ్లీ మంత్రి కాబోతున్నారంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి పరిటాల సునీత రామగిరి మండలం వెంకటాపురం వెళ్లారు. అక్కడ పరిటాల ఘాట్ వద్ద డిక్లరేషన్ ఫామ్ ను ఉంచి..

ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత ఉద్వేగానికి లోనయ్యారు. పరిటాల సునీతతో పాటు ఆమె కుమారుడు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. ఈ గెలుపు తమ పై మరింత బాధ్యత పెంచిందని వారు వ్యాఖ్యానించారు..

# ధర్మవరంలో పెరిగిన పోలింగ్ శాతం

### గతాన్నిపోల్చితే 3.10శాతం ఓట్లు అధికం

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గంలో గతాన్ని పోల్చితే ఓటరు సంఖ్యతో పాటు పోలింగ్ శాతం కూడా పెరగడం ఎన్డీఏ కూటమికి కలిచివచ్చిన అంశంగా మారింది. 2014 నుంచి 2024 వరకు జరిగిన మూడు ఎన్నికలను బేరీజు చేసుకుం టే ప్రతి ఎన్నికకు పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. పెరిగిన పోలింగ్ శాతం ప్రతిపక్ష పార్టీని అధికారం వైపు తీసుకెళ్లింది. 2024ఎన్నికలలో కూడా అదే పునరావృతం కావడం ప్రతిపక్ష ఎన్డీఏ (టీడీపీ, బీజేపీ, జనసేన) బారీ మెజారిటీతో అధికారం వైపుకు ఓటర్లు తీసుకెళ్లారు.2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 84.2శాతం ఓట్లు నమోదయ్యాయి.నియోకవర్గవ్యాప్తంగా 225300 ఓట్లు ఉండగా అందులో 1,89,875 ఓట్లు పోలయ్యాయి. అందులో పోటీ చేసిన అభ్యర్థులకు ఎవరెవరికి ఎన్ని ఓట్లు పడ్డయే ఒకసారి పరిశీలిస్తే....

అభ్యర్థి-పార్టీ- ఎన్ని ఓట్లు వచ్చాయంటే
గోనుగుంట్ల సూర్యనారాయణటీడీపీ99246
కేతిరెడ్డి వెంకటరామిరెడ్డివైసీపీ-85,035
రంగన అశ్వర్థనారాయణ కాంగ్రెస్1565
మిద్దె రవీంద్ర బాబు బీఎస్పీ730

2019 సార్వత్రిక ఎన్నికలలో 85.73శాతం ఓట్లు నమోదయ్యాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 2,40,543 ఓట్లు ఉండగా ఇందులో 2,08912 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పోటీ చేసిన అభ్యర్థులకు ఎవరెవరికి ఎన్ని ఓట్లు పడ్డాయే పరిశీలిస్తే

అభ్యర్థి-పార్టీ-ఎన్నిఓట్లు వచ్చాయంటే
గోనుగుంట్ల సూర్యనారాయణ టీడీపీ 91,243
కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి -వైసీపీ-1,06909
రంగన అశ్వర్థనారాయణకాంగ్రెస్1662
సుదర్శనెడ్డి-బీజేపీ-622
చిలకంమధుసూదనెడ్డి-జనసేను6668

ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటరు నమోదుతో పాటు ఓటింగ్ శాతం కూడా బారీగా నమోదైంది. ఇందులో పురుషులకంటే మహిళల ఓటింగ్ శాతం




ఎక్కువగా ఉంది. ప్రదానంగా యువత, మహిళలు, ఉద్యోగులు ఓటింగ్ శాతంలో బారీగా పాల్గొనడం ఆ ఓటు బ్యాంకు అంత వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేసినట్టు ఓటింగ్ సరళిని బట్టి స్పష్టమైంది. ఈసారి 88.82 శాతం నమోదు కాగా గత 2019 ఎన్నికలు పోల్చితే 3.12 శాతం ఓటింగ్ పెరిగింది. మొత్తం 2,45,758 ఓటర్లు ఉం డగా 2,18,282 ఓట్లు పోలయ్యాయి. వీటితో పాటు పోస్టల్ బ్యాలెట్లు 2,628, హోం ఓట్లు 369, సర్వీసు ఓట్లు 258 ఓట్లు పోలయ్యాయి.

## టిడిపి నాయకుల విజయోత్సవ సంబరాలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో టిడిపి, జనసేన, బీజేపీ కూటమి అఖం డ విజయం, రాప్తాడు నియోజకవర్గం నుంచి పరిటాల సునీతమ్మ అద్భుతమైన మెజారి టితో గెలుపొందడంపై అనంత పురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ సదాశి వన్ కాలనీలో టిడిపి నాయకు లు మంగళవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసు లు పేల్చి జై చంద్రబాబు... జై పరిటాల సునీతమ్మ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వెంకటనారాయణ మాట్లాడుతూ రాప్తాడు నియోజక వర్గం నుంచి పరిటాల సునీతమ్మ 23,329 ఓట్ల మెజారిటితో గెలుపొందడం పై ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సునీతమ్మ సహకారంతో సదాశివన్ కాలనీని అభివృద్ధి చేసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్ నాయక్, నారాయణ, పోతన్న, మస్తాన్, నాగరాజు, నాగభూషణ్, పాల్గొన్నారు.

## కదిరి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా..

**- ఈ విజయం కదిరి నియోజకవర్గ ప్రజలది..**

**- చంద్రబాబు, పవన్‌కల్యాణ్, పురందేశ్వరీలకు కృతజ్ఞతలు..**

**- కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..**



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి నియోజకవర్గ ప్రజలకు తనను ఏ ఆకాంక్షతో గెలిపించారో వారి ఆశయాలకు అనుగుణంగా, వారి నమ్మకాన్ని నిలబెట్టుకొంటా పనిచేస్తానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ ఘన విజయం సాధించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట మీడియాతో మాట్లాడుతూ ముందుగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరీలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో ప్రజల తరపున పోరాటాలు చేశానని, కార్యకర్తలు, నాయకులు తనను వెన్నుదన్నుగా నిలిచారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకొంటానని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## టీ కొత్తపల్లిలో వైఎస్ఆర్సిపి శ్రేణులపై దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం టీ కొత్తపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులపై అదే గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు దాడికి పాల్పడ్డారు. వారు మంగళవారం రాత్రి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద మీడియా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన నీలకంతేశ్వర, ఈశ్వరయ్య, సురేష్ అనే వైఎస్ఆర్సీపీ శ్రేణులపై అదే గ్రామానికి చెందిన అంజినప్ప, చంటి, శివ, సురేష్, ఓబయ్య, రామాంజి లు దాడి చేసి గాయపరిచినట్లు బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందని ఒక్కసారిగా తమపై రాడ్లు కట్టలతో దాడి చేసి గాయపరిచినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడిన తమను తమ కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బోయ కొట్టాలలో వ్యక్తిపై దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని బుక్కరాయసముద్రం మండలం బోయ కొట్టాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకట శివ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం సాయంత్రం దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై అదే గ్రామానికి చెందిన ముసలన్న, నరేష్, శంకర, ప్రసాద్, కుళ్లాయప్ప, రామాంజనేయులు, ఎర్రి స్వామి, నాగలింగ, మల్లీ అనే వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. తమ ఎమ్మెల్యే బండారు శ్రావణి గెలుపొందిందని అనంతపురం కు వస్తుండగా తనపై దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఆవేత్తన వ్యక్తం చేస్తాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజానేత కందికుంటకు కదిరి ప్రజల పట్టం

**- 20 ఏళ్లుగా కదిరి ప్రజల సేవలో కందికుంట**

**- రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏకైకనేత కందికుంట**

**- కందికుంట గెలుపుపై టిడిపి, జనసేన నాయకులు సంబరాలు**



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి నియోజకవర్గ చరిత్రలో రెండు సార్లు (2009, 2024) ఎమ్మెల్యేగా గెలుపొందిన నేత కందికుంట వెంకటప్రసాద్. కదిరి చరిత్రలో ఏ ఒక్క నాయకుడు రెండు దఫాలు ఎమ్మెల్యే అయిన చరిత్ర లేదు. కానీ కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ రెండు దఫాలు కదిరి ఎమ్మెల్యేగా గెలుపొంది చరిత్ర తిరగరాశారు. మంగళవారం జరిగిన ఎన్నికల ఫలితాల లెక్కింపులో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమీప ప్రత్యర్థి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి 6265ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వైసీపీ కదిరి నియోజకవర్గ ప్రజలకు డబ్బులు పంచినా కూడా నియోజక వర్గంలోని మండలాల ఓటర్లు డబ్బుకు లొంగకుండా తమను ఆదుకొనే నేత కందికుంట వెంకటప్రసాద్ అని...తమకు ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ అయితేనే తాము అభివృద్ధి సాధ్యమని భావించి కందికుంట వెంకటప్రసాద్‌ను గెలిపించారు. ప్రజాభిమానం కలిగిన ఎమ్మెల్యే కందికుంట ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా ఆయనను నమ్ముకొన్న ప్రతి కార్యకర్తను ఆదుకోవడమే 20 సంవత్సరా లుగా వస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేత కావడంతోనే ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్‌ను ప్రజలు గెలిపించడం జరిగింది. కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ గెలుపొందడంపై కార్యకర్తలు, నాయకులు, అభిమానులు చేసుకొన్నారు. ఇన్నాళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్న కందికుంట వెంకటప్రసాద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో కార్యకర్తలు, నాయకులు పనిచేసి ఎమ్మెల్యేగా గెలిపించుకొన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలుగా కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే నియో జకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని కార్యకర్తలు తెలిపారు. కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ గెలుపొందడంపై నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆసుపత్రి ఆర్ఎంవోలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆసుపత్రి ఆర్ఎంవోలు డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ




లు మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఘర్షణ, వాగ్వివాదాల ఘటనలతో ఆసుపత్రి ప్రాంగణం కిటకిటలాడుతున్న నేపథ్యంలో వారికి అందుతున్న వైద్య సేవలపై వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన వైద్యం అందించేందుకు వైద్యులు తగిన చొరవ చూపాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆయా విభాగాలకు చెందిన వైద్యులను అక్కడికి కేటాయించి త్వరితగతిన వైద్య సేవలను వేగవంతంగా అందించాలని సూచించారు. ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున రోగులు వస్తున్న నేపథ్యంలో వారికి సకాలంలో వైద్యం అందించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆసుపత్రి పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారికి వేగవంతంగా వైద్యం అందించేందుకు చొరవ చూపాలని ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి...

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఐదవ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపి (66) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుడి బంధువులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని ఐదవ రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నగరంలోని నాలుగవ రోడ్డుకు చెందిన గోపి అనే వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంజెపీ గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలోని ఇంగ్లీష్ మీడియం లో 2024-25 విద్యా సంవత్సరమునకు మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని అనంతపురం జిల్లా బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపల్ .సంగీత కుమారి తెలిపారు. అనంతపురం జిల్లాలో బాలికలకు నార్పల, డీ.హీరేహాళ్, గోనబావి,బాలురకు కుందుర్పి, కొనకొండ్ల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 6,7,8,9 వ తరగతిలో వివిధ కేటగిరీలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈ నెల 5 తేదీ నుంచి 15వ తేదీ లోపు అర్హులైన విద్యార్థులు హెచ్‌టీటీపీఎస్// ఎంజెపీఏపీబీసీడబ్ల్యూఆర్ఈఎస్. ఏపీసీఎఫ్ఎస్ఎస్ .ఇన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఈనెల అనగా జూన్ 20వ తేదీన విద్యార్థిని విద్యార్థుల వారి సొంత పాత జిల్లాల కన్వీనర్ ప్రిన్సిపల్ స్కూలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఒక లక్షకు మించరాదని తెలిపారు. పూర్తి వివరములకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని తెలిపారు. నార్పల: 9000861117, గోనబావి:: 8309483104,డి.హీరేహాళ్:: 7893306450, కొనకొండ్ల:: 9490500015, కుందుర్పి: 6309292018కు సంప్రదించాలని తెలిపారు.

## నిరుద్యోగులను గాలికొదిలేసినందుకు జగన్‌కు గుణపాఠం..

**- చంద్రబాబు, పవన్‌కు శుభాకాంక్షలు,**

**హిందీసేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రంలో యువత, నిరుద్యోగులకు నరకయాతన చూపించిన జగన్మోహన్ రెడ్డికి పాపం పండిందని.. మితిమీరిన అహంకారంతో ఘోర ఓటమినకు కారణమైనదని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు , హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి తెలిపారు. ఈ సందర్భంగా కూటమిగా ఏర్పడి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన చంద్రబాబు, పవన్ కు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో కూడ చక్రం తిప్పే అవకాశం చంద్రబాబునకు వచ్చిందని రాష్ట్రంలో యువత, నిరుద్యోగులు, ఉపాధ్యాయ, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని ఎంతో ఆశగా చంద్రబాబును గెలిపించారని రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెచ్చి ఆయన రాజకీయ, పరిపాలన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథములో నడిపిస్తారని ఆశిస్తున్నామని చెప్పారు.



# ధర్మవరంలో వికసించిన కమలం

**-గెలుపు వెనుక పరిటాలశ్రీరామ్ కృషి, పట్టుదలే గెలుపుబాటవైపు**
**-బీసీ అభ్యర్థికి జై కొట్టిన ఓటర్లు**
**-40 రోజుల వ్యవధిలోనే విజయడంకా మోగించిన సత్యకుమార్ యాదవ్**
**-స్థానికేతరుడైన ఆదరించిన ఓటరు**
**-టీడీపీ,జనసేన సహకారంతో విజయదుందుబి**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం చరిత్రలో మొదటి సారిగా కమలం వికసించింది. ఎన్డీఏ కూటమి(టీడీపీ, జనసేన, బీజేపీ) తరపున పోటీ చేసిన సత్యకుమారా యాదవ్ విజయకేతనం ఎగురవేశారు. స్థానికేతరుడైన ఎన్డీఏ కూటమి తరపున బీజేపీ టికెట్ పొంది నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన 40రోజులకే ఓటరు అబిమానాన్ని చూరగొంటు విజయం వైపు దూసుకెళ్లారు. 2019లో బీజేపీ అభ్యర్థికి కేవలం 622 ఓట్లు వచ్చినప్పటికి 2024 ఎన్నికలలో ప్రధానంగా టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సారధ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి అనతి కాలంలో విజయం సాధించిన నియోజకవర్గ చరిత్రలోనే ఏకైక వ్యక్తిగా సత్యకుమార్ మిగిలారు. గెలుపు మనదే అని పనిచేయాలని శ్రేణులకు నిరంతరం తెలియజేస్తూ సత్యకుమార్ యాదవ్ విజయంలో వందశాతం పరిటాలశ్రీరామ్ కృషి ఉందనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదు. 2019 ఎన్నికలలో బీజేపీ తరపున పోటీ చేసిన సుదర్శన్రెడ్డికి కేవలం 622 ఓట్లు పడ్డాయంటే బీజేపీ ఎంత బలహీన స్థాయిలో ఉందో చెప్పవచ్చు.అట్టడుగునా ఉన్న బీజేపీకి కూటమిలో భాగంగా టికెట్ కేటాయిం చడం అధిష్టానం ఆదేశాల మేరకు పరిటాల శ్రీరామ్ తమ సొంత నియోజకవర్గాన్ని సైతం పక్కనపెట్టి సత్యకుమార్ యాదవ్ విజయంలో ఆయన పోషించిన పాత్ర ఆమోఘమని బీజేపీ శ్రేణులే పేర్కొనడం విశేషం.

ఇతర జిల్లాకు చెందిన సత్యకుమార్ చివరి నిమిషంలో అభ్యర్థిత్వాన్ని అధిష్టానం ఖరారుచేసింది. కేవలం 40 రోజుల్లో పరిటాల కుటుంబంతోపాటు జన'సేన నాయకుడు చిలకంమధుసూదన్రెడ్డి సహకారంతో ఓటర్లను ఆకర్షించడంలో క్రుతకుత్తీలయ్యారు.తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గానికిచేసే అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం ఆయన నమ్మకంపట్ల విశ్వాసాన్ని కల్పించుకున్న ఓటర్లు ఓటు ద్వారా ఆదరించడంతో ఘనవిజయం సాధించారు. నమ్మి ఓటు వేసిన ప్రజలపై అదే విశ్వాసం కల్పించి ధర్మవరాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తారో లేదో భవిష్యత్తుపై వేచి చూడాలి మరి.

# సత్యమే గెలిచింది

**- అరాచకాన్ని ప్రజలు తిరస్కరించారు**
**- అంచలంచెలుగా ధర్మవరం అభివృద్ధి చెందుతుంది**
**- కురువ సంఘం నాయకుడు కోటి సూర్య ప్రకాష్ బాబు**



**బత్తలపల్లి బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో సత్య,మే గెలిచిందనే రాష్ట్ర కురుబ సంఘం నాయకుడు కోటి సూర్యప్రకాష్ బాబు, బత్తలపల్లి జడ్పిటిసి కోటి సుధా పేర్కొ న్నారు. సార్వత్రిక ఫలితాలలో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధిం చడంతో బత్తలపల్లిలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటా ్లడుతూ ధర్మవరం నియోజకవర్గంలో కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి అరాచకాన్ని ప్రజలు తిరస్కరించారన్నారు. మాయ మాటలు చెప్పి గెలవాలని చూసినప్పుడు కూడా ప్రజలు అతన్ని గమని ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. భాజపా అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపించారని ఆయన ధర్మవరం నియోజకవర్గాన్ని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తాడని విశ్వసించారన్నారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మవరం ముదిగుబ్బ బత్తలపల్లి తాడిమర్రి మండలాల ప్రజల రుణం తీర్చుకునే సమయం వచ్చిందని సత్య కుమార్ తో పాటు తాను కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులందరికీ కూడా అందిస్తామని వివరించారు.

## ఇది ప్రజా విజయం

**- బిజెపి నేత శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అటు దేశవ్యాప్తంగా ఎన్డీఏ కు ఇటు రాష్ట్రంలో ప్రజా కుటమికి తిరు గులేని బంపర్ మెజార్టీని అం దించిన ఈ విజయం ప్రజల విజ యంగా అభివర్ణించారు బిజెపి జిల్లా అధ్యక్షుడు జిల్లా శేఖర్. ముఖ్యంగా ధర్మవరం ఎమ్మెల్యే ఉమ్మడి పార్టీల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ ను ధర్మవరం నియోజకవర్గం ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుని సత్యకుమార్ భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎమ్మెల్యే సత్యకుమార్ జియం శేఖర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ధర్మవరం నుండి పోటీ చేసిన బిజెపి జాతీయ కార్యదర్శి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు అపూర్వ విజయం అందించిన ధర్మవరం ప్రజలకు బిజెపి నాయకులకు, అదేవిధంగా టీడీపీ నాయకులు పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం నాయకులకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక దన్యవాదాలు తెలుపుకుం టున్నాను. జిల్లాలో గెలిచిన ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే లందరికి నా హృదయ పూర్వక అభినందనలు తెలుపుకుంటున్నాను. సత్యకుమార్ మంచి తనం మాట ఇస్తే చేసి తీరుతాడనే నమ్మకం ధర్మవరం ఎమ్మెల్యేగా ఘన విజయం సాదించిపెట్టిదని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.

# ధర్మవరం ప్రజలకు జీవితాంతం రుణపడిఉంటా..

**-విజయానంతరం బాగోద్వేగానికి గురైన సత్యకుమార్యాదవ్**
**వైసీపీ అరాచక అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేశారు**
**-ఆర్థిక నేరస్థుడు జగన్కు ప్రజలే బుద్ధిచెప్పారు**




**ధర్మవరం మేజర్ న్యూస్..** అనతి కాలంలోనే తనను ఆదరించి గెలిపించిన ధర్మవరం నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని ధర్మవరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన సత్యకుమార్ పేర్కొ న్నారు. విజయానంతరం కౌంటింగ్ హాల్ నుంచి బయటకు వచ్చినసత్యకుమా ర్యాదవ్ విలేఖరులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక, అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు అనే ఆయుధంతో సైకో ప్రభుత్వాన్ని కూలగొట్టారన్నారు. దివాళా తీసిన ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో నడిపించే సత్తా రాష్ట్రంలో చంద్రబాబుకు కేంద్రంలో నరేంద్రమోదీకి మాత్రమే ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే కనివిని ఎరుగన్ ఆర్థిక నేరస్థుడికి సరైన సమయంలో ప్రజలు ఓటు ఆయుధంతో బుద్ధిచెప్పారన్నారు. తమను గుర్తించి తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన పీఠం దరికి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగాఆయన భావోద్వేగానికి లోనయ్యారు.నా విజయంలో కీలక పాత్ర పోషించిన పట్టణ ప్రజలకు ఎల్లప్పుడు ఓసేవకుడిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## టిడిపి విజయోత్సవ సంబరాలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. రొద్దం మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పలు దేవస్థానాలలో పూజలు చేశారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పెనుగొండ ఎమ్మెల్యే సవితమ్మకు, హిందూపురం ఎంపీ పార్థసారథికి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబరాన్నంటిన సంబరాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం కూటమి విజయం సాధించడంతో తేదేపా శ్రేణుల సంబరాలు అంబరాలు దాటా యి. సార్వత్రిక ఎన్నికల్లో భాగం గా మంగళవారం ఎన్నికల లెక్కింపు ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం విజయ దుంధిబి మ్రోగించింది. హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి, పెనుకొండ ఎమ్మెల్యేగా సవితమ్మ ఘన విజయం సాధించారు. యువకులు ఉత్సాహంగా బైక్ ర్యాలీని చేపట్టడంతో పాటు చంద్రబాబు జిందాబాద్, లోకేశ్ జిందాబాద్, పవన్ కళ్యాణ్ జిందాబాద్ అని నినాదాలు ఇచ్చారు. అనంతరం స్వీట్లను పంచుకోవడం జరిగింది. పెద్ద ఎత్తున బాణా సంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చౌడేశ్వరి కాలనీలో తేదేపా కార్యకర్తలు తెలుగుదేశం విజయాన్ని పురస్కరించుకొని కేకులు కట్ చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోను సంబరాలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు.

# కూటమి శ్రేణుల విజయదుందుభి

**-ధర్మవరంలో అంబరాన్నింటిన సంబరాలు**

**ధర్మవరం మేజర్ న్యూస్..** ధర్మవరంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ గెలుపు, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాడటంతో ధర్మవరంలో కూటమి శ్రేణులు విజయదుందుభి మోగించారు. ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతిసర్కిల్, గాంధీనగర్, మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్, కాలేజ్సర్కిల్ మీదుగా యువకులు ఉత్సాహం గా బైకులు, ఆటోలు, ప్రత్యేక వాహనాల్లో తిరుగుతూ కేకలు వేస్తూ రంగు లు చల్లుకుంటూ బాణాసంచాలు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. గ్రామాల్లో ఉత్సా హంగా టీడీపీ నాయకులు ట్రాక్టర్లు తిప్పుతూ సంబరాలు చేసుకున్నారు. యువతీ, యువ కులు, మహిళలు పెద్దఎత్తున రోడ్డుమీదకు వచ్చి పసుపు పొడి చల్లు కుంటూ సం బరాలు చేసుకున్నారు. ఏలకుంట్ల గ్రామంలో జీవాలను బలిచ్చి చంద్రబాబు చిత్రపటానికి రక్తాభిషేకం చేశారు. ఉదయం నుంచే టీవీలకు ప్రజలు అత్తుకుపోయారు. పలితాల కోసం ప్రజలు టీవీల వద్ద కూర్చుని ఉత్కంఠగాఎదురుచూశారు. ఎట్టకేలకు భారీ విజయలతో కూటమి అధికారంలోకి రాగానే టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు రోడ్లమీదకు వచ్చి జెండాలు తిప్పుతూ సంబరాలు చేసుకున్నారు.జై చంద్రబాబు, జై పరిటాల, జైసత్యన్న అంటూ నినాదాలు చేసుకుంటూ యువకులు బైకుల్లో పురవీధుల్లో తిరుగుతూ ఉత్సాహంతో ఊరకలెత్తారు.





## సునీతమ్మ గెలుపుతో మండల వ్యాప్తంగా సంబరాలు



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం తమ ప్రియతమ నేత పరిటాల సునీత అఖండ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా రామగిరి మండల వ్యాప్తంగా పరిటాల కుటుంబ అభిమానులు కార్యకర్తలు తెదేపా నాయకులు సంతోషంగా సంబరాలను చేసుకున్నారు. కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు.

## పుట్టపర్తి కూటమి అభ్యర్థిని పల్లె సింధూరరెడ్డి గెలుపు

**– సంబరాలు నిర్వహించిన టిడిపి నాయకులు**



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: 2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా, పుట్టపర్తి నియోజక వర్గ కూటమి తరపున నిలిచిన పల్లె సింధూర రెడ్డి మంగళ వారం జరిగిన ఎన్నికల ఫలితాల్లో భాగంగా, 9870 ఓట్లతో సమీప వైకాపా అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పై ఎమ్మెల్యేగా గెలు పొందారు. నియోజక వర్గ వ్యాప్తంగా తమ గెలుపుకు కృషి చేసిన, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులకు, కార్యకర్తలకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన గెలుపుకు సహాయ సహకారాలు అందిం చిన తన మామ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి, నియోజకవ ర్గంలోని కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆమె చెప్పారు. నియోజక వర్గ ప్రజలకు అందు బాటులో ఉండి ఎమ్మెల్యేగా, సేవలు అందిస్తానని అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంపై మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు.

## పల్లె సింధూరరెడ్డి విజయంతో టీడీపీ శ్రేణుల సంబరాలు..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో గురువారం పుట్టపర్తి శాసన సభ్యురాలుగా పల్లె సింధూర రెడ్డి గెలుపుతో బుక్కపట్నం మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలని నందు తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు నాయకులు మాట్లాడుతూ నిబద్ధతైన నిజాయితీ అయిన పార్టీకి పట్టం కట్టారని కొనియాడారు. గెలుపు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు యశోద రాయుడు నాయకులు పసల అశోక్ నాగేంద్ర మల్లికార్జున తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## ఎన్డీఏ కూటమి గెలుపుపై నాయకుల సంబరాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి విజయం, రాష్ట్రంలో తెలుగు దేశం బిజెపి జనసేన పార్టీలో కూటమి విజయాల సందర్భంగా మంగళ వారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో బాణసంచా పేలుస్తూ.. కేరింతలతో కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. అలాగే కొక్కంటి క్రాస్ మండ్లి పల్లి, ఈతోడు, కనసా నివారిపల్లి గ్రామాలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబ రాలు జరుపుకు న్నారు. ముఖ్యంగా కూటమి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గెలుపొందడంతో టిడిపి నాయ కులు నూతన ఉత్సాహం ఏర్పడి జై కందికుంట..అంటూ నినాదాలు చేశారు. దుగినేపల్లిలో శ్రీ సీతారాముల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాట్నే కాలువలో వ్యక్తిపై దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :అనంతపురం రూరల్ మండల పరిధిలోని కాట్నే కాలువ గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పరమేశ్వర అనే వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఒక్కసారిగా తనపై కట్టలతో దాడి చేసినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్డీఏ కూటమి ఘన విజయం

**– మండలవ్యాప్తంగా టిడిపి, బిజెపి నాయ కులు సంబరాలు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు మంగళ వారం విడుదలైన ఫలితాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు తిరుగులేని ఏకపక్ష విజయం సాధించడం, రాష్ట్ర చరిత్రలోనే ప్రథమంగా అధికార ప్రతిప క్ష హెూదా సైతం ఇతర పార్టీలు అందుకోలేని పరిస్థితి కల్పించడంతో టిడిపి బిజెపి జనసేన శ్రేణులు ఆనందోత్సాహాలు మునిగి తేలారు. రాష్ట్రంలోని అన్ని స్థానాలు సాధించాలన్న వైకాపా చివర కు అధికారిక ప్రతిపక్ష హెూదా సైతం లభించని విధంగా నిస్సహాయ స్థితికి చేరడం ప్రజలు వైకాపాలనపై చెందిన విసుగుకు నిదర్శనమని వారు అన్నారు. ఎన్నికల ఫలితాలు మరి ఇలా ఏకపక్షంగా ఉంటాయని ఊహిం చుకోలేదని వార న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతిపక్ష పాత్ర వైకాపా పోషిం చాలని రాము భావిం చామని కానీ, ఆ భగవంతుడు రాసిన విధిరాత కారణంగా వైకాపాకు ప్రతిపక్ష హెూదా సైతం లభించక పోవడానికి కారణం ప్రజల ఆగ్రహానికి గురికావ డానికి వారు చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలు, దోపిడీలు దౌర్జన్యాలు కారణమ య్యాయని అన్నారు

చంద్రబాబు ఆధ్వ ర్యంలో రాష్ట్రం అభి వృద్ధిలో ప్రథమ స్థానం పొందుతుందని ఆశా భావం వ్యక్తపరిచారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ లను చిత్తశుద్ధితో నెరవేరేలా చంద్రబాబు



ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సాధించిన ఘనవిజయం తెలుగుదేశం బిజెపి జనసేన శ్రేణులకు ఉత్సాహం అందించిందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటూ తమ కుల దేవతకు మొక్కుకున్నానని ఆ మొక్కు ప్రకారం మంగళవారం పొట్టేలు బలి ఇచ్చి తన మొక్కు తీర్చుకున్నట్లు జిల్లా కొరవ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఎన్నికల అనంతరం ఎటువంటి ర్యాలీలు, సంబరాలు నిర్వహించ కూడదన్న ప్రభుత్వ ఆదేశానుసారం తాము తమ తమ పరిధిలో సంబరాలు నిర్వహిం చుకున్నట్లు పలువురు తెలిపారు.

# కందికుంట ఇంటి వద్ద సంబరాలు

**– జై చంద్రబాబు..జై కందికుంట నినాదాలతో మారుమోగిన కదిరి**

**– ఫ్యాన్ వాహనాలకు కట్టుకొని ఈడ్చుకెళ్లిన యువత**

కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ గెలుపొందడంపై కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సంబరాలు చేసుకొన్నారు. కందికంట వెంకటప్రసాద్ ఇంటి వద్దకు భారీగా నాయకులు, కార్యకర్తలు చేరుకోవడం జరిగింది. టపాసులు పేల్చి సంబరాలు చేసుకోవడం పాటు జై కందికుంట అంటూ నినాదించారు. పట్టణ సీఐ పుల్లయ్య, పోలీసులు ఎమ్మెల్యే కందికుంట నివాసం వద్ద బందోబస్తు చర్యలు చేపట్టి కార్యకర్తలను అదుపుచేయడానికి ఇబ్బందులు పడ్డారు. ఇన్నాళ్లు తామువైసీపీ వారి వల్ల పడిన కష్టంను మరిచి.. జై కందికుంట.. అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌లు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తారని కార్యకర్తలు తెలిపారు.



**ఫ్యాన్‌ను వాహనాలకు ఈడ్చుకెళ్లిన కార్యకర్తలు**

ఎన్నికల ఫలితాలు విడుదల కావడం.. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి దెబ్బకు అధికార వైసీపీ కుదేలు కావడం.. కదిరి ఎమ్మెల్యే గా కందికుంట వెంకటప్రసాద్ గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగానే కార్యకర్తలు తమ ద్విచక్ర వాహనాలకు ఫ్యాన్ కట్టుకొని రోడ్డుపై ఈడ్చుకొంటూ వెళ్లడం జరిగింది. రాష్ట్ర ప్రజలు ఫ్యాన్‌కు, వైసీపీకి తగిన బుద్ధి చెప్పారని పెద్ద ఎత్తున నినదించారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపుతో గ్రామాల్లో సంబరాలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలలో పుట్టపర్తి నియోజ కవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి విజయ కేతనం ఎగుర వేయడంతో మండలం లోను గ్రామాలలోనూ ఆ పార్టీ నాయకులు, కార్యక ర్తలు సంబరాలు నిర్వహించి బాణ సంచా పేల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాల నిర్వహించుకున్నారు. ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉండి ప్రజలకు అనేక ఇబ్బం దులకు గురి చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీ సైకిల్ స్పీడుకు తుడుచుకు పెట్టుకుపోయింది. దీంతో వైఎస్సార్సీపీ శ్రేణులు నిరుత్సాహం గురికాగా తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సా హాలు వెల్లువిరిసాయి. పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయ డానికి నూతనంగా ఎంపికైన ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూ ర రెడ్డి ఎంపిక పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తమ అభిమాన నాయకుడు పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు ఎంపిక కావడం అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమం త్రిగా చంద్రబాబు నాయుడు ఈనెల 9న ప్రమాణ స్వీకారం చేయడం రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొం టున్నారు. తెలు గుదేశం పార్టీ గెలుపు తో ఆ పార్టీ కార్యకర్తలు నాయకుల్లో ఆనందం వెల్లవేరుస్తుంది. వైయస్సార్ సర్కిల్ బస్టాండ్ కూడలిలలో బాణసంచా పేల్చి తమ ఆనందాలను కార్యకర్తలు, నాయ కులతో పంచుకున్నారు.



## టీడీపీ శ్రేణుల సంబరాలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :
సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు వెలువడిన వేల కూటమి ఘన విజయం సాధించిన సందర్భంలో మంగళవారం టీడీపీ శ్రేణులు ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. యువ నాయకులు శానే హరినాథ్ రెడ్డి, మిట్టపల్లి నీలకంఠ రెడ్డి, జనసేన యువ నాయకులు రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా బాణా సంచా పేల్చి స్వీట్లు పంచు కొని సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారం లోకి రావడం ప్రజలకు శుభసూచకం అని, సైకో పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, కదిరి ఎమ్మెల్యేగా ప్రజా నాయకులు కందికుంట వెంకట ప్రసాద్ విజయంకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.



# ధర్మవరంలో బీజేపీ విజయం

- 3734 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన సత్యకుమార్ యాదవ్
- ఆర్ఓ నుంచి డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న సత్య కుమార్
- జేపీ విజయం వెనుక పట్టణ ఓటరే కీలకం..



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరంలో మొదటి సారీగా భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ ఎన్నికలలో బోనీ కొట్టింది. ధర్మవరం చరిత్రలోనే బీజేపీకి మొదటి విజయం దక్కడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందానికి హద్దులేదు. ధర్మవరం నియోజకవర్గంలో 2,45,758 ఓట్లు ఉండగా ఇందులో 2,18,282 ఓట్లు పోలయ్యాయి. వీటిలో కూడా బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ 1,04957 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి 1,01983 ఓట్లు లబించాయి. దీంతో 2974 ఓట్లు మెజారిటీ రాగా బ్యాలెట్ ఓటు ద్వారా వచ్చిన 760 మెజారిటీతో కలిసి సత్యకుమార్ యాదవ్ 3734 ఓట్లు అధిక్యత లబించింది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1587 ఓట్లు బీజేపీకి రాగా వైసీపీకి 827, కాంగ్రెస్కు 36, ఇతరులకు 7 ఓట్లు రాగా మిగిలిన 798 ఓట్లు చెల్లనవిగా అధికారులు తేల్చేశారు. అయితే ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం మండలం, బత్తల పిల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలు వైసీపీకి జై కొట్టగా ధర్మవరం పట్టణ వాసులు మాత్రం బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్కు అండగా నిలిచారు. అంతేకాకుండా బారీ మెజారిటీకి కారకులు కావడంతో సత్యకుమార్ యాదవ్ గట్టెక్కినట్టు అయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 12 రౌండ్లలో ఓటర్లు ఆదిక్యం ఇవ్వగా బీజేపీకి 9రౌండ్లలో మాత్రమే ఓటర్లు ఆదిక్యత ఇచ్చారు. వైసీపీకి 1 నుంచి 10వ రౌండ్ వరకు అదేవిధంగా 20,21, రౌండ్లలో మెజారిటీ రాగా బీజేపీకి 11 నుంచి 19వరౌండ్ వరకు మెజారిటీ వచ్చింది. బీజేపీకి 13,14,19, రౌండ్లలో బారీ మోజారిటీ రావడంతో ఆ ఓటర్లే సత్యకుమార్ యాదవ్ విజయానికి కారకులయ్యారు. 13వ రౌండ్లలో 3964 మెజారిటీ రాగా 14 వ రౌండ్లో 3942, 19వ రౌండ్లో 3454 ఓట్ల అత్యదిక మెజారిటీని బీజేపీకి ఓటర్లు అందించారు. 1314,19 రౌండ్లలో వచ్చిన ఆదిక్యమే వైసీపీకి కొంపముంచిందని చెప్పవచ్చువైసీపీకి 3వరౌండ్లో అత్యధికంగా 2734 ఓట్లు రాగా అంతకుమించి ఏ రౌండ్లోనూ మోజారిటీ ఇవ్వకపోవడం వైసీపీ ఓటమికి కొంత కారణంగా చెప్పవచ్చు. కాగా కొందరు ఏ పార్టీ నచ్చక 1767 మంది నోటాకు ఓటు వేశారు.

# కదిరి ఎమ్మెల్యేగా కందికుంట ఘన విజయం

- 6265 ఓట్లతో వైసీపీ అభ్యర్థిపై విజయం
- ఎన్నికల అధికారి నుండి డిక్లరేషన్ అందుకున్న కందికుంట
- ఎమ్మెల్యేగా కందికుంట గెలుపుపై కదిరిలో సంబరాలు

కదిరి, మేజర్న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మంగళవారం ఎన్నికల సంఘం ప్రకటించగా..కదిరి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన కందికుంట వెంకటప్రసాద్ వైసీపీ అభ్యర్థి మక్బుల్పై 6265 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. గెలుపొందిన అనంతరం కందికుంట వెంకటప్రసాద్ కదిరి ఎన్నికల అధికారి వంశీక్రిష్ణ డిక్లరేషన్ పత్రాన్ని అందుకొన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు 20 సంవత్సరాలుగా అందుబాటులో ఉండడం, కదిరి నియోజకవర్గంపై మంచి పట్టు, సుదీర్ఘ అనుభవం కలిగిన కందికుంటను తమ గెలిపించుకొంటే తమ జీవితాలు బాగుపడుతాయన్న ఉద్దేశ్యంతోనే కదిరి నియోజకవర్గ ప్రజలు తమ అభిమాన నేత కందికుంట వెంకటప్రసాద్ను ఎమ్మెల్యేగా గెలిపించుకొన్నారు. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి దెబ్బకు అధికార పార్టీ కుదేలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ప్రమాణం చేయడంతో పాటు కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ గెలుపొందడంపై కదిరి నియోజకవర్గం శర వేగంగా అభివృద్ధి చేస్తారని ప్రజలు పేర్కొంటున్నారు. కందికుంట వెంకటప్రసాద్ వైసీపీ చేస్తున్న అరాచకపాలన, దౌర్జన్యాలు ఎదుర్కొంటూ తెదేపా కార్యకర్తలకు అండగా నిలుస్తూ.. కార్యకర్తలను ధైర్యంగా ఉండాలని భరోసా.. తాను ఉన్నాను.. ఆదుకొంటాను అన్న ఏకైక నినాదంతో ముందుకెళ్లడంజరిగింది. కదిరి ప్రజలు సైతం కందికుంటనే మా ఎమ్మెల్యే అంటూ గెలిపించుకోవడం జరిగింది. ఎలాగైనా గెలవాలన్న ఏకైక లక్ష్యంతో వైసీపీకి డబ్బును విచ్చల విడిగా పంచినా కూడా ప్రజలుమాత్రం తమ నేత కందికుంట అంటూ ఎమ్మెల్యేగా గెలిపించారు.




# పుట్టపర్తి నుంచి పల్లె సింధూర విజయం..




పుట్టపర్తి మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర విజయం సాధించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో బుక్కపట్నం, నల్లమాడ మండలాల నుంచి వైకాపా అభ్యర్థి శ్రీధర్ రెడ్డికి మెజారిటీ లభించగా, కొత్తచెరువు, పుట్టపర్తి మున్సిపాలిటీ, పుట్టపర్తి రూరల్ మండలం, ఓబుల దేవర చెరువు, అమడగూరు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర కు మెజారిటీ లభించింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో సైతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మెజార్టీ లభించింది. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర దాదాపు 8500 పైగా ఓట్లతో విజయం సాధించారు. నియోజక వర్గంలోని కొత్తచెరువు మండలంలో మొదటి రౌండులో వైకాపా ఆధిక్యత సాధించింది. అక్కడి నుంచి కొత్తచెరువు మండలం ముగిసే వరకు ప్రతి రౌండ్ నందు టిడిపి అభ్యర్థికి ఆధిక్యత పెరుగుతూ వచ్చింది. పుట్టపర్తి మున్సిపాలిటీలో టిడిపి అభ్యర్థికి నాలుగువేల ఓట్లకు పైగా మెజారిటీ రావడం గమనార్హం. పోస్టల్ బ్యాలెట్ ద్వారా తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి 1482 ఓట్లు లభించగా , వైసిపి అభ్యర్థి శ్రీధర్ రెడ్డికి 740 ఓట్లు లభించాయి.
పోస్టల్ బ్యాలెట్ నందు దాదాపు 500 ఓట్లు చెల్లనివిగా మారాయి. పుట్టపర్తి నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు కౌంటింగ్ హాల్ నందు అభ్యర్థి పల్లె సింధూరతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కౌంటింగ్ అనంతరం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్య రేఖ నుంచి డిక్లరేషన్ అందుకున్నారు.

# కల నెరవేర్చిన బండారు

- తాత, తండ్రి, తను కూడా ఒకసారి విఫలమై
- శ్రావణి శ్రీ వైపే ప్రజావాణి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఎట్టకేలకు బండారు శ్రావణి శ్రీ ద్వారా వారి కుటుంబ సభ్యుల కల నెరవేరింది. బండారు శ్రావణి కి సంబంధించి ఆమె తాతగారైన బండారు నారాయణస్వామికి గతంలో టిడిపి టికెట్ ఆశించిన తరుణంలో ఆఖరి ఘట్టంలో సమీకరణల నేపథ్యంలో టికెట్ చేజారింది. అయితే బండారు శ్రావణి తండ్రి బండారు రవికుమార్ 2014 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేయడానికి సిద్ధపడిన నామినేషన్ ప్రక్రియ ఆఖరి ఘట్టంలో తన ఉద్యోగానికి రాజీనామా చేసే విషయంలో చిన్నపాటి తప్పిదం వల్ల బండారు రవికుమార్కు టిడిపి టికెట్ దక్కలేదు. అయితే 2014లో టిడిపి గాలి బాగా వీచింది. అయితే మరోసారి 2019 ఎన్నికల్లో బండారు శ్రావణి శ్రీ కు టిడిపి తరపున టికెట్ ఖరారు అయింది. ఆ ఎన్నికల్లో దాదాపు రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి 151 సీట్ల తో భారీ విజయాన్ని చేజిక్కించుకుంది. ఆ ఎన్నికల్లో ఫ్యాన్ గాలి బాగా వీచింది. ఆ ఎన్నికల్లో 46 వేల పైచిలుకు ఓట్లతో జొన్నలగడ్డ పద్మావతి చేతిలో బండారు శ్రావణి శ్రీ ఓటమిపాలైంది. ఆ తరువాత 2024 ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో 8159 ఓట్ల మెజారిటీతో వైఎస్ఆర్సిపి అభ్యర్థి వీరాంజనేయులు పై ఘన విజయం సాధించింది. బండారు ఫ్యామిలీ కల ( చిరకాల స్వప్నం ) నెరవేర్చడంలో "బండా"రు దృఢ సంకల్పంతో ముందుకు సాగిందని సింగనమల నియోజకవర్గం ప్రజావాణి శ్రావణి శ్రీ గెలుపు కోసమే సంకల్ప దీక్షతో ముందుకు సాగిందని చెప్పవచ్చు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.

# కూటమి విజయం ప్రజా విజయం..

- రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి పైనే కూటమి దృష్టి..
- పవన్ కళ్యాణ్ చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన పెండ్యాల శ్రీలత..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన వేల కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆ పార్టీ మహిళా కార్యాలయం అనంతపురంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు చిత్రపటాలకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇది ప్రజా విజయమని రాష్టానికి పట్టిన దరిద్రం నేటితో తొలగిపోయిందని ఇక రాష్టాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు నడిపించడమే ప్రధాన బాధ్యతన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు, తెలుగు మహిళలు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

